Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. SATURDAY, 20-5-1944 No 43

హార్డువేర్ & మెటల్ యిండస్ట్రీస్ కంపెనీ,
HAUZ QAZI, DELHI.
బిరక్ టవర్ & పాడ్ బోల్టు, ఆల్ గ్రాప్సు, కీళ్లు, గొలుసులు, స్క్రూ డ్రైవర్లు, కుత్తెలు, రంపీలు, స్పానర్లు, నైపులు, కాలులు, స్టెయిన్ బిరన్లు, హాస్ పిన్లు, బిరన్ స్లిప్ పైపు పిట్టింగులు
అన్నిరకాల కట్టడపు పరికరములు, పనిముట్లు సప్లయి చేయబడును.
వివరములకు వ్రాసి కనుగొనవచ్చును.

బాపాలాల్ అండ్ కో.,
శ్రేష్ఠమయిన వజ్రములు
చాల తక్కువధరలకు లభించు స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్తన్ బజార్, మదరాసు.

ధాన్యరూపంలో భూమిశిస్తు వసూలు?

ప్రస్తుత పద్ధతి నిమార్పు చేయ ప్రభుత్వ ఆలోచన

ఆహార, వ్యవసాయశాఖల మధ్య పరస్పర సహకారానికి ఏర్పాటులు

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, మే 18

ప్రభుత్వం సాగిస్తున్న ఆహారసమస్యాభివృద్ధి విధానం పూర్తిగా మారిపోయే సూచనలు కనిపిస్తున్నవి. ఈ మార్పులు ఈ విధంగా వుండవచ్చునని తెలుస్తున్నది:

(1) ఆహారసమస్యాభివృద్ధి విధానాన్ని ఇప్పటికంటె దీర్ఘకాలపు పద్ధతిగా పరిణమించేటట్లు చేయడం (2) ఆహారధాన్యాలను కూరగాయలనే గాక మాంసం, చేపలు, పండ్లు, కోళ్ల పెంపకం, మొదలైనవాటిని కూడా ఈ కార్యక్రమం కిందికి తీసుకురావడం. (3) ఇష్టం వచ్చినట్లు కాక ఇష్టం వచ్చినట్లుగా పండించుకోవచ్చునే పద్ధతి వదలిపెట్టి, ఏ ప్రాంతానికి ఆ ప్రాంతం స్వయం సంపూర్ణతను పొందేటట్లు చూడడం. (4) అధికాహారోత్పత్తికి, సేకరణకూ మధ్య సవ్యమైన సంబంధాన్ని ఏర్పాటుచేయడం. (5) భారత సంస్థానాలను కూడా కలుపుకొని అధికాహారోత్పత్తి, విధానాన్ని ఏకసూత్రంలో సాగించడం (6) భూమిశిస్తును ఇప్పటిమాదిరి రొక్కరూపంలోగాక, ధాన్యరూపంలో వసూలుచేయడం మంచిదని కూడా సూచించబడింది. అరటిపండ్లు, కోళ్లపెంపకం, మొదలైనవి సాగించడానికి దీర్ఘకాలవిధానం అవసరం. అరటితోటల పెంపకం విషయంలో, కాయలు కాపుకాయడానికి కనీసం రెండు సంవత్సరాలైనా పడుతుంది.

వ్యవసాయం విషయంలో కూడా నీటిపారుదల విషయాలు మొదలైనవాటిని చూసుకోవలసి వుంటుంది కాబట్టి దీర్ఘకాల కార్యక్రమం వుండాలి. అంచేత అధికాహారోత్పత్తికై ప్రభుత్వం చతుర్వర్గ విధానాన్ని అవలంబించవచ్చు. ఏ ప్రాంతానికి ఆ ప్రాంతము స్వయంపోషకంగా స్వయం సంపూర్ణంగా తయారైనట్లయితే, నేటి రావాణా సమస్య చిక్కులుకూడా చాలావరకు వుండవు.

ఆహారశాఖకు, వ్యవసాయశాఖకు మధ్య ప్రస్తుతం ఏమీ ఇచ్చిపుచ్చుకునే వైఖరిలేదని కొందరు విమర్శిస్తున్నారు. ఈ కొత్త కార్యక్రమంకింద ఆహార వ్యవసాయశాఖలు రెండూ పరస్పర సహాయంతో, సహకారంతో పనిచేస్తవని తెలుస్తున్నది.

ఆహారశాఖ ఏ ప్రాంతంలో ఎంత ఆహారధాన్యాలు మిగిలేదీ ఏ ప్రాంతాలలో ఎంత తగిలేదీ నిర్ణయిస్తుంది. యుద్ధరవాణాశాఖవారి సహాయంతో ఆహారధాన్యాలు తక్కువగా వున్న ప్రాంతాలకు ఆహారశాఖ రవాణా చేస్తుంది.

ఇంత అధికంగా ఉత్పత్తి చేయగలమని హామీ ఇచ్చిన వారికీ, అదనపు ధాన్యాన్ని పండించగల వారికి మాత్రమే లోటు ప్రాంతాలలో ప్రభుత్వం ఆర్థికసహాయం చేస్తుందని తెలుస్తున్నది.

'భారతసమస్యా పరిష్కారానికి మార్గాన్వేషణ చేస్తారా?'

'అది వైస్రాయ్‌చేయవలసిన పని' అని ఎమెరీ

కామన్సుసభలో ఇండియాగూర్చి ప్రశ్నోత్తరాలు

ఇండియాలో సెన్సార్ విధానం

కామన్సుసభలో ఎమెరీకి ప్రశ్న

లండను, మే 18:—

భారతదేశంలో మిలిటరీ భద్రత కారణాన మాత్రమే కాకుండా, ఇతర కారణాలవల్ల ఉత్తరాలను సెన్సారు చేయడం లేదని ఇండియా మంత్రికి సంతృప్తి కలిగిందా? అని విలియమ్ ఆస్టర్ నేడు కామన్సుసభలో ఎమెరీని ప్రశ్నించాడు

ఎమెరీ: "మిలిటరీ భద్రత అనే పదం యొక్క విశాలార్థంలో, ఆ కారణాననే సెన్సారు జరుగుతున్నది. అనగా దేశరక్షణ, ప్రజారక్షణలను గమనించి సెన్సారు విధానం నడుస్తున్నది. ఇది ఇండియా సర్వసేనాధిపతి ఆధ్వర్యాన కొనసాగుతున్నది. అక్కడి పద్ధతీ ఇక్కడిపద్ధతే. కాకుంటే అక్కడిప్రత్యేక పరిస్థితులకు అనుగుణంగా కొంచెం మార్పులు జరుగుతవి. అది తప్పదు. కాని సెన్సార్ అధికారులు కాస్త ప్రపంచజ్ఞానంకలిగి కొంచెం విశాల దృక్పథంతో పరిశీలన చేయవలెనని వారికి తెలియజేయడమైనది."

ఇది నిజమా?

'మిలిటరీ వ్యవహారానికి సంబంధంలేని, కేవలం రాజకీయమైన విషయములను, పరిపాలనకు సంబంధించిన విషయములను కూడా సెన్సార్ చేస్తున్నారట గదా' అని విలియమ్ ఆస్టర్ మళ్లీ అడిగాడు. "అట్లా చేయరాదని సర్వసేనాధిపతి సెన్సార్ అధికార్లకు మరొక పర్యాయం ఇటీవల తెలియజేశాడు. అయితే, సెన్సార్ అధికార్లూ ఇతరులవలెనే ఎప్పుడైనా తప్పులు చేయవచ్చును" అని ఎమెరీ బదులుచెప్పాడు.

ఇంతకూ ఈ కామన్సుసభనుకుటించి, ఇండియా మాత్రినిగురించి స్వేచ్ఛగా అభిప్రాయాలను వెల్లడిస్తూ వ్రాసేవ్రాతలను ఇండియానుండి ఇక్కడికి పంపడానికి ఎవరికైనా హక్కు, అవకాశం వున్నవా? అని సోరెన్సెన్ వెంటనే ప్రశ్నించాడు.

ఈ ప్రశ్నకు సమాధానం లేదు.

లండన్, మే 18

గాంధీజీ తాత్కాలికంగా విడుదలైన తదనంతరం దేశంలో ప్రజలమనస్తత్వంలో కలిగిన మార్పును సూచించే వార్తలను ప్రతికూలంగా గ్రహించారా? గాంధీజీ ముస్లింపార్టీ నాయకులను కలుసుకోడానికి సంసిద్ధమైనట్లుకూడా తెలుస్తున్నదిగదా! ఈ సందర్భాలలో భారత సమస్యా పరిష్కారానికి నూత్నంగా మార్గాన్వేషణ చేయడానికి సాధ్యంకాదా? అని షిన్వెల్ నేడు కామన్సుసభలో ఇండియామంత్రిని ప్రశ్నించాడు.

"నిజపరిస్థితి మీరు చెప్పిందేగనక అయినట్లయితే వైస్రాయి సమయోచితంగా ప్రవర్తిస్తాడని నాకు విశ్వాసంగలదు." అని ఎమెరీ సమాధాన మిచ్చాడు.

భారతపత్రికాసంపాదకుల విజ్ఞప్తి

షిన్వెల్ ప్రశ్నించడానికి పూర్వం సోరెన్సెన్ ఎమెరీని ఇలా ప్రశ్నించాడు. "భారత రాజకీయసమస్యను గురించి పత్రికాసంపాదకు లందరూ కలసి వేవల్ ప్రభువుకు చేసిన విజ్ఞప్తి ఫలితమేమైనది?" ఇందుకు ఎమెరీ ఈవిధంగా బదులుచెప్పాడు: "ఫిబ్రవరి 27 వ తేదీన వైస్రాయిశాసనసభలో చేయబోవు ప్రసంగాన్ని ఎదురుచూడవలసిందని వారికి ప్రత్యుత్తరం వెళ్లింది. దరిమిలాన ఆ తేదీనే వైస్రాయి ప్రసంగించాడు కూడాను" ఈ పత్రికాప్రతినిధులు వివిధ రాజకీయపక్షవాదులు గనక వారి మాటలు ఖాతరుచేయవలసినవే నని ఎరుగుదురా? అని సోరెన్సెన్ అడుగగా, 'అవును, ఆమాట వైస్రాయి ఎరుగును' అని ఎమెరీ సమాధాన మిచ్చాడు.

గాంధీ - వైస్రాయ్ లేఖలు

గాంధి - వైస్రాయి లేఖలను ప్రకటిస్తారా? అని సోరెన్సెన్ వేసినప్రశ్నకు సమాధానంగా ఇండియామంత్రి ఎమెరీ ఇలా అన్నాడు: "గాంధీజీ నిరశన వ్రతానికి పూర్వపు ఉత్తర ప్రత్యుత్తరాలను ప్రకటించడమైనది. దరిమిలాన ఇండియా ప్రభుత్వానికీ గాంధీజీకి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను ప్రకటించే ఉద్దేశ్యం వున్నట్లు కన్పించదు. ఏది ఎట్లున్నా, ఇది గవర్నర్ జనరల్, ఆయన కార్యకర్తల ప్రమేయం."

పసిఫిక్ రంగానికి విమానబలాల మార్పు

కష్టసాధ్యమైన విషయమని అమెరికను సైనికోద్యోగి సూచన

వాషింగటను, మే 18

అమెరికను సైన్య వైమానికశాఖాధ్యక్షుడు జనరల్ ఆర్నాల్డు ఇలా ప్రకటిస్తున్నాడు.

పసిఫిక్ రంగంలోనూ, ఆసియారంగంలోనూ 1944 సంవత్సరం మొదటి నాలుగు నెలలలో అమెరికను విమానాలు 8,20,489 టన్నులవరకు జపాను నౌకలను ముంచివేసినవి. జర్మనీని ఓడించినతర్వాత యూరప్‌నుంచి విమానబలాన్ని పసిఫిక్‌రంగానికి మార్చడంలో అనేక భయంకర సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది ఐతే, పరిష్కరించడానికి అసాధ్యమైన సమస్యలేమీవుండవు.

హిట్లర్‌లైను యుద్ధప్రారంభం

కాసినో, ఎస్పెరియా, పార్మియాలపతనం

లండను, మే 18:—హిట్లరు రక్షణశ్రేణులకై యుద్ధం ప్రారంభమైంది. ఈరక్షణశ్రేణిలో చేరిన ఎస్పెరియా నగరాన్ని మిత్రసేనలు ఆక్రమించుకొనినవని ప్రకటింపబడినది. ఇచ్చట శత్రువుల ప్రతిఘటన తీవ్రముగ నుండునని ఊహింప బడుచున్నది. రోమునకు పోవుమార్గమునందున్న పార్మియానగరము, కాసినోనగరముకూడ మిత్రసేనల వశమైనట్లు ప్రకటింపబడినది.

'గస్టవులైను యుద్ధము అంతముండినది హిట్లరు రక్షణ శ్రేణులకై యుద్ధము ప్రారంభమైనదని నేటిదినం మధ్యధరాసముద్ర ప్రాంతమునందలి మిత్రమండలి యుద్ధకేంద్రమునుండి వెలువడిన ప్రకటన తెలుపుచున్నది. హిట్లరు రక్షణశ్రేణుల ముందు భాగమున నున్న రక్షణలను మిత్రసేనలు ధ్వంసమొనర్చుచున్నవి. 5 వ సేన యందలి ఫ్రెంచిసైనికులు ఎస్పెరియా నగరాన్ని స్వాధీనపరచుకొని మొంటిడొరో చేరినవని ప్రకటింపబడినది ఎస్పెరియా నగరం హిట్లరు రక్షణశ్రేణికి ముందు వైపున నున్న సురక్షిత నగరము. ఎస్పెరియాను వైగతిదిక్కున నున్న ఇటిపికొరోడ్డుపై ఫిరంగిగుండ్లవర్షం కురిపించబడుచున్నది మరొక వైపునుండి వచ్చుచున్న అమెరికాసేనలు ఇటివనగరానికి రెండుమైళ్ల దూరములో నున్నవి.

జర్మనీసేనలు ఇస్పెరియా నగరాన్ని ఖాళీచేసినవనియు ఇట్రిప్రదేశంలో మిత్రసేనలు కొంత ప్రదేశాన్ని స్వాధీన పరచుకొనినవనియు, నిన్నటిదినం జరిగిన యుద్ధం అతి భీషణమైనదిగ నుండెనని యు ఇటలీలోని జర్మన్ న్యూస్ ఏజెన్సీ యుద్ధవార్తలు తెలుపుచున్నవి.

కాసినో పతనం

బ్రిటిషుసేనలు కాసినో నగరాన్ని పోలాండుసేనలు కొండమీదనున్న మొనాస్టరీని స్వాధీన పరచుకొనిరి 18 వ తేదీ ఉదయం 10 గం. 20 నిమిషములకు నగరములోను మొనాస్టరీమీదను మిత్రరాజ్యముల పతాకములు ఎగురవేయబడెను. మొనాస్టరి భవనమంతయు పూర్తిగ శిథిలమైయున్నది. నిలవయున్న యుద్ధసామగ్రిని శత్రువులు తగులబెట్టి ఆ ప్రదేశమును వదలిపోయిరి. గస్టవులైను విచ్ఛిన్నమగుట వల్లను రోమునకుపోవు రోడు మిత్రసేనల వశమగుట వల్లను కాసినో నగరాన్ని శత్రువులు ఖాళీచేయవలసివచ్చెను. ఈ యుద్ధములో ప్రఖ్యాతిగాంచిన మొదటి పారాచూట్ దళము ఇచ్చటయుండెను. ఆ దళములో సగముభాగం మిత్రసేనల వశమైనది. ఇచ్చట నున్న శత్రుసేనలో కొంతభాగం రాత్రివేళ తప్పించుకొని పోయెను. గానినాలుగు వైపుల మిత్రసేన లుండుటచే శత్రుసేన అధికభాగం మిత్రసేనల వశమైనది. నగరములోని భవనములకుండి మొనాస్టరినుండి మంటలు పొగ ఇంకను వచ్చుచున్నది. 1500 మంది జర్మను సైనికులు పారాచూట్ దళమునకు చేరినవారిలో సగమువంతు మంది ఖయిదీలుగ పట్టుపడిరి.

2 వ పేజీ చూడుడు

గాంధీ-జిన్నా

సమావేశ సమయానికి లండన్ నిరీక్షణ

లండన్, మే 18

గాంధి-జిన్నా సమావేశాన్ని అతి శ్రద్ధతో లండన్ నగరం నిరీక్షిస్తున్నది ఈ సమావేశ సంగతి నిర్ధారణగా ఏ మాట తెలియనంతవరకు, ఇందు విషయమై ప్రభుత్వవర్గాలలో గల అభిప్రాయాన్ని సూచించడానికి వీలులేదు

రాయిటరు.

మిట్కినా పట్టణం ముట్టడి

పాలెల్-టామూరస్తాన మిత్రసేనల ప్రతిఘటన

సింహళం, మే 18:— మిట్కినాపట్టణాన్ని మిత్రసేనలు ముట్టడించుటం, దక్షిణవిమానాశ్రయాన్ని పట్టుకోవడం, ఇంఫాల్ రంగంలో వుత్తరాన యుద్ధం జరుగుతూవుండటం, పాలెల్-టామూరస్తాన తరచు వస్తూన్న శత్రుదాడులను తిరుగగొట్టటం, ఇవీ ఇవాళ యుద్ధవిశేషాలు.

బర్మాలోని చైనాసేనలు అమెరికసేనలు మిట్కినా దక్షిణ విమానాశ్రయాన్ని నిన్న పట్టుకున్నవనీ, మిట్కినాపట్టణానికి ఫిరంగివర్షం సంతతము కురిపిస్తున్నవనీ చుంకింగ్ సంచి చైనా అధికార ప్రకటన చెబుతోంది.

ఉత్తర బర్మాలో మిట్కినా చాలా పెద్దపట్టణం. రెండేళ్లు శత్రువు దీన్ని చేతులలో పెట్టుకు కూచ్చున్నాడు. మోగాంగ్ లోయ తూర్పు పాలి పేరలలోని కూమన్ కొండల నుంచి జనరల్ ఫ్రాంక్ మెరిల్ అగ్వర్యాన మూడు సేనలు బయలుదేరి 21 రోజులు సంరంభం చేసి, తుదకు మిట్కినా దక్షిణ విమానాశ్రయాన్ని పట్టుకున్నవని ఆగ్నేయ ఆసియా కమాండు ప్రకటన తెలుపుతోంది.

ఇంతటితో మనసేనలు ఆగవు ఇంకా ముందుకుపోవాలి. దక్షిణాన ఎన్నిరస్తాలు పట్టుకోగలమో అన్నీ పట్టుకోవాలి. ఉత్తరాన జపాను కొత్తపోరాటంతో మిత్రసేనలకు రెండువైపుల ఇబ్బంది కలిగింది. కాని ఇప్పుడు పోటుకు మంచివాటమైన స్థానం మనచేతుల్లో పడింది. ఇంతటితో పెద్దఫలితంవస్తుందనుకోగూడదు. ఉత్తరాన మనకు మంచి ప్రయోజనం వుండవచ్చు.

మిట్కినా ప్రాధాన్యం

మనకన్న మిట్కినావాడికి చాలా ముఖ్యమైంది. దక్షిణాన్నుంచి మంచి రస్తాలువున్నయి ఉత్తరాన్నుంచి చాలా తక్కువవున్నయి. ముందు రస్తాలు బాగు చేసుకోవాలి. దానిమీదే లెడోరస్తా ప్రా

(2-వ పేజీ చూడుడు)

మహాత్ముని ఆరోగ్యం

వైద్యుల ప్రకటన

బొంబాయి, మే 19:

గాంధిమహాత్ముని ఆరోగ్యం గూర్చి నేటిదినం వైద్యులు ఈ క్రింది ప్రకటన గావించిరి.—నిన్నటిదినం గాంధి గారికి చక్కని విశ్రాంతియుండెను. వారి ఆరోగ్యం గూర్చి ప్రత్యేకంగా చెప్పవలసిన అంశాలు ఏమీ లేవు.

జిన్నాకు గాంధిజీ లేఖ

ప్యారిలాలు ప్రకటన

బొంబయి, మే 18:

గాంధిజీ లేఖను ప్రకటించక మునుపు దానిని జిన్నాకు పంపినారా' అని అడుగగా 'లేదు' అని ప్యారీలాలు యూనైటెడ్ ప్రెస్ విలేఖరికి సమాధానమిచ్చాడు. గవర్నమెంటు ఇదివరకు ఆటంకపరచిన మరే ఉత్తర ప్రత్యుత్తరాలనైనా గాంధిజీ ప్రకటిస్తారా? అని ప్రశ్నించగా, 'నేను చెప్పలేను' అని ప్యారిలాల్ బదులు చెప్పాడు.

జాపులో 10 రోజులు

ప్రస్తుతం మౌనవ్రతం అవలంబించివున్న గాంధిజీ ఆరోగ్యం అభివృద్ధి చెందుతూవుంటే జాపులో ఇక 10 రోజులు వుంటారని తెలుస్తున్నది వైద్యులు అనుమతి తెలిపితే, ఆతర్వాత గాంధిజీ సేవాగ్రామ్ వెళ్లుతారు.

నేటిసాయంత్రం మాస్టర్ జావెర్చంద్ మెఘానీ గుజరాతీ జానపద గీతాలాపనంతో మహాత్ముని కాలక్షేపం జరిగింది. ఈ వేళ మహాత్ముని సందర్శించిన వారిలో చాలమంది స్త్రీలుకలరు కిశోరిలాల్ మశ్రూవాలాగారి కుటుంబీకుడు ఒక కుంటిపిల్లవాడు కూడా గాంధిజీ దర్శనార్థం వచ్చివుండెను.

అఖిలభారత చేనేత పారిశ్రామిక సంఘ స్థాపన

ఇండియా ప్రభుత్వంవారి ఆలోచన

కలకత్తా, మే 18.

అఖిలభారత చేనేత పారిశ్రామిక సంఘాన్ని స్థాపించే ఉద్దేశం ఇండియాప్రభుత్వంవారికి వున్నట్లు తెలుస్తున్నది

ఇండియాప్రభుత్వ ప్రతినిధులు, టెక్స్‌టైల్ కంట్రోల్‌బోర్డుసహ చెందిన చేనేత పారిశ్రామిక కమిటీసభ్యులు వివిధరాష్ట్రాల, సంస్థానాల ప్రభుత్వప్రతినిధులు ఇదివరలో జరిపిన సమావేశంలో అఖిలభారత చేనేత పారిశ్రామిక సంఘాన్ని స్థాపించడం అవసరమని నిర్ణయించుకున్నారట.

కొత్తగా స్థాపితంకాబోయున్న ఈ చేనేత పారిశ్రామిక సంఘ విధులేమైవుంటవంటే (1) భారతదేశంలో ఉత్పత్తి అయే నూలులో ఎన్నో వంతు చేనేత పరిశ్రమకు సాగించే ప్రతిపాదనానికి, సంస్థానానికి ఇవ్వవలసి వుంటుందో ప్రభుత్వానికి సిఫార్సు చేయటం. (2) సరళమైన ఫరలకు చేనేత పారిశ్రామికులకు రికగ్నైజ్డ్ సంఘాలద్వారా అవసరమైన రంగులను, రసాయనిక పదార్థాలను, తదితర పరికరాలను సరఫరా చేయించడం (3) భారతదేశంలో చేనేత వస్త్రాలకు ఉత్తమ మార్కెటును సృష్టించే విషయమై ఆలోచించి సలహాఇవ్వడం (4) ఉత్పత్తి ఎక్కువచేయడానికి పరిశోధన

2 వ పేజీ చూడుడు

బొంబాయి ప్రేలుడు ప్రమాదం

నష్టపరిహారం గూర్చి ఇండియా ప్రభుత్వానికి తంతి

బొంబాయి, మే 18:

బొంబాయిప్రేలుడు ప్రమాదంలో నష్టపడినవారికి పోషకులను గోల్పోయిన కుటుంబాలకు పూర్తి నష్టపరిహారము యిచ్చే నిర్ణయమును ఇండియా ప్రభుత్వం యింతవరకు ప్రకటించనందుకు విచారం తెలుపుతూ బొంబాయిమరాఠీ సంఘంవారొక తంతిని ఇండియాప్రభుత్వ నాణిజ్య యుద్ధరవాణాశాఖల కార్యదర్శికి యీ దినం పంపిరి 70% మాత్రం నష్టపరిహారము క్రింద యివ్వటానికి ప్రభుత్వం ఉద్దేశించియున్నట్లును అదియును ఆస్తులు ధ్వంసచేసియుంటేనే, ఆ నష్టపరిహారమైనా యిస్తారనిన్నీ పత్రికలలో ప్రకటింపబడ్డవార్త తమకు ఆశ్చర్యం కలిగించెననియు, పరిపూర్ణముగ నష్టపరిహారం యిచ్చేవారొక ప్రకటనగావించాలనియు యీ తంతిలో కోరబడెను. అ. ప్రె

కామన్సుసభలో విదేశ వ్యవహారాల చర్చ

లండను, మే 18:

రాబోవు బుధ గురువారములందు విదేశ వ్యవహారాల చర్చ జరుగగలదని విదేశాంగ మంత్రి ఈడెన్‌గారు కామన్సుసభలో యీవాళ ప్రకటించారు చర్చలుప్రధాని యీ చర్చ ప్రారంభిస్తారు. విదేశాంగ వ్యవహారాల విషయమై డొమినియను ప్రధానులతో జరిగిన చర్చల సారాంశము ప్రధాని వివరించుననికూడా ఈడెన్ గారు చెప్పారు. (రాయిటర్)

కామన్సు రహస్య సమావేశం

కామన్సు సభయొక్క సమావేశకాలము లను మార్చే విషయమై చర్చించుటకు యీదినం కామన్సుసభ రహస్య సమావేశం జరిగెను. ఆ సూచన తుదకు వీగిపోయింది.

రెండు జపాన్ నౌకల ముంపు

ట్రక్‌పై జరిగిన దాడి ఫలితంగా

వాషింగ్టన్, మే 18.

అడ్మిరల్ నిమిట్జ్ కార్యాలయ ప్రకటన: 'ట్రక్ దీవులపై అమెరికన్ నౌకా విమానం మే 16-వ తేదీన దాడి జరిపి సర్వదు, 10,000 టన్నుల ప్రమాణంగల శత్రు టాంకర్, మధ్యరకానికి చెందిన సరుకు ఓడ ముంచబడినవి. అదే రోజున లిబరేటర్ విమానాలు పెలెలియు దీవిపై కూడా దాడి చేసినవి. నారు దీవిపై జరిగిన దాడిలో పాన్టూన్ యంత్రాగారం దెబ్బతిన్నది.

ట్రక్‌వద్ద అమెరికన్ సబ్మెరైన్ సాహసచర్య

పెర్ల్ హార్బర్, మే 18

అమెరికను సబ్మెరైను అతి సాహసోపేతంగా 22 మంది మిత్రరాజ్య వైమానికులను మృత్యుముఖంనుంచి ఏవిధంగా తప్పించగలిగిందీ అమెరికా నౌకాశాఖ ప్రకటన తెలియజేస్తున్నది. జపాను సేనలపు బలీయమైన రక్షణస్థానమైన ట్రక్ అత్రేయంపట్టి ఈ వాదంతం సంభవించింది శత్రుసిరంగి స్థానాలున్న ట్రక్ తీరంలో సబ్మెరైను ప్రవేశించి మిత్రవైమానికులను ఎక్కించుకు పోయిందట.

అమెరికాలో చైనా సైనికరాయబారులు

అదనంగా సైనికసామగ్రి కావాలి

వాషింగటను, మే 18.

చైనా మిలిటరీ రాయబారవర్గం ఇప్పటి చైనాపరిస్థితులను తెలియచెప్పటానికి అమెరికా వచ్చింది. దానిపెద్ద చాంగ్-చెన్ ఏనాని పసిఫిక్ యుద్ధం ఎడతెగు నైపుణ్యతనిగూర్చి నివేదిస్తారు జపానతో పోరాటానికి ఇంకా హెచ్చుగా విమానాలూ, సిరంగులు, టాంకులు పంపవలసిందని కోరుతారు.

ఫ్యాక్టరీ తిరువిన్నాపల్లి. Tel "VENKATESA"
ఒరిజినల్ వెంకటేశ డైమెండ్లు
(మంచి కాంతి గలవి)
రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు
ఒరిజినల్ బేబీ స్పెషల్ డైమండ్లు
(నాణ్యమునకు పేరొందినవి)
షరాపు వర్తకులవద్ద ప్రతిచోటను దొరకును
రాష్ట్రవేడినగలు ఆర్డరుపై చేసి యివ్వబడును
ప్రొప్రయిటరు: పి. నంబినాయుడు,
షరాపుదుర్పంటు, బిగ్‌బజారు, తిరువన్నాపల్లి.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే
నోటీసు
1944 గోదావరి పుష్కరము
యుద్ధపరిస్థితులవలన ఎం అండ్ ఎస్. ఎం. రైల్వేవారు 1944 జూన్ నెలలో జరగు పై ఉత్సవసందర్భమున స్పెషల్ ట్రెయినులు యేర్పాటు చేయజాలనందుకు విచారించుచున్నారు. రైల్వేరేట్లలో తగ్గింపుగూడ చేయబడదు.
రైలుబండ్లు అన్నిటిలోను ప్రజలు క్రిక్కిరిసి ప్రయాణము చేయుచున్నారు. కాబట్టి పై ఉత్సవమునకు ప్రయాణము మానుకొనవలసినదిగా ప్రజలను కోరడమైనది.
మద్రాసు, 15-5-44
టి. స్టీఫెన్‌సన్,
చీఫ్‌కమర్షియల్ మేనేజరు.

నోటీసులు

గోదావరి పుష్కరము

యాత్రికుల పన్ను వసూలు హక్కు వేలము పాట నోటీసు

రాజమండ్రి మునిసిపాలిటీ నుండి

ది 25-5-1944 లగాయతు 15-7-1944 వరకు (రెండుదినములు కలుపుకొని) ప్రయాణము చేయువారి వద్దనుండి యీ దిగువ తెలిపిన రేట్ల ప్రకారము యాత్రికుల పన్ను వసూలుచేయు హక్కు ది 22-5-1944 తేదీ మధ్యాహ్నము 3 ఘంటలకు మునిసిపల్ ఆఫీసువద్ద రాజమండ్రి మునిసిపాలిటీ స్పెషలు ఆఫీసరుగారిచే బహిరంగ వేలములో అమ్మబడును

స్టీము వెస్సల్సుమీద ప్రయాణముచేయు ప్రతి మనిషివద్ద నుంచి నాల్గు అణాలు.

యితర వెస్సల్సుమీద ప్రయాణముచేయు ప్రతిమనిషివద్ద నుంచి రెండు అణాలు.

3 సం॥రముల లోపు వయస్సు గల పిల్లల వద్ద నుండి యీ పన్ను వసూలుచేయబడదు

మూడు సం॥రముల మొదలు 12 సం॥రంలు వరకు వయస్సు గల పిల్లలవద్ద నుండి సగము రేట్లు చొప్పున మాత్రము వసూలుచేయవలెను

పాటపాడుటకు ముందు రు 500/-లు ధరావతు కట్టవలెను. పాట ఖాయపరుపబడిన 48 ఘంటల లోపుగా అంగీకరింపబడిన పాట మొత్తములో నాల్గవ వంతు సొమ్ము చెల్లించవలెను

పూర్తి వివరములకున్ను, షరతులకున్ను, ఆఫీసు పనిచేయు ఘంటలలో మునిసిపల్ ఆఫీసు నోటీసుబోర్డు చూడవచ్చును

కె. వేంకటాద్రి,
స్పెషలు ఆఫీసరు, రాజమండ్రి మునిసిపాలిటీ

గోదావరిపుష్కరము

జంతువుల, వాహనములమీద టోల్సు వసూలుచేయుహక్కు వేలముపాట

రాజమండ్రి మునిసిపాలిటీలోనికి

ది 25-5-44 నుండి ది 15-7-44 వరకు (రెండుదినములు కలుపుకొని) ప్రవేశించు జంతువులమీదను (మోటారుగాని) వాహనములమీదను యీ దిగువ తెలిపిన రేట్లప్రకారము టోల్సు (సుంకములు) వసూలుచేయుహక్కు 22-5-44 తేదీ సాయంత్రం 5-30 గంటలకు రాజమండ్రి మునిసిపల్ ఆఫీసువద్ద రాజమండ్రి మునిసిపాలిటీ స్పెషలు ఆఫీసరుగారిచే బహిరంగ వేలములో అమ్మబడును

1. ప్రతి బైసికిలు, ట్రైసికిలు	రు 0-1-0
2 ప్రతిజట్కా, వాగ్‌కార్టు లేక గుర్రములవల్ల లాగబడు యితర రెండు చక్రముల బండి	0-4-0
3 ప్రతి రెండు చక్రముల రెండెడ్ల బండి లేక కారియేజి	0-4-0
4 ప్రతి రెండు చక్రముల ఒంటెడ్డు బండి లేక కారియేజి	0-3-0
5 ప్రతి 4 చక్రముల కారియేజి	0-8-0
6. ప్రతిగుర్రము, రంపరగాడిద, గాడిదరున్నటోడు, దొడ్డు లేక లావు	0-2-0
7 ప్రతి బండి	0-1-0
8 ప్రతి గొర్రె లేక మేక	0-0-6
9 ప్రతి దేనుగు	1-0-0
10. ప్రతి ఒంటె	0-8-0

ఒక కుటుంబమును వెళ్లించిన సుంకము దానిని లాగుటకు వుపయోగించు జంతువునకు కూడ వర్తించును అర్ధరాత్రినుంచి అర్ధరాత్రివరకుగల 24 గంటల కాలపరిమితిలోని యేజంతువు లేక శకటమువచ్చినుండి అయినను ఒకపర్యాయమే టోల్సు వసూలుచేయవలెను

టోల్సు వసూలుచేయు స్థలంచుట్టు టోల్సు కలెక్టరు తన స్వంతఖర్చుపైని రెండొరలి టోల్సుచెట్టు నిర్మించవలెను, టోల్సుగేట్సు మునిసిపాలిటీవారిచే నిర్మింపబడును పాటపాడు టప్పుడుండు రు 200/- లు ధరావతు కట్టవలెను పాట ఖాయపరుపబడిన 48 గంటలలోపుగా అంగీకరింపబడిన పాట మొత్తములో నాల్గవవంతు సొమ్ము చెల్లించవలెను

పూర్తి వివరములకున్ను, షరతులకున్ను ఆఫీసు పనిచేయు గంటలలో మునిసిపల్ ఆఫీసు నోటీసుబోర్డు చూడవచ్చును

మునిసిపల్ ఆఫీసు, రాజమండ్రి — కె. వేంకటాద్రి, స్పెషలు ఆఫీసరు, రాజమండ్రి మునిసిపాలిటీ

గంటల పంచాంగం

తారణసం॥ వైశాఖ బ॥ త్రయోదశి
1944 సం॥ మే 20 శనివారం
శ॥ త్రయో ప 8-38 అశ్వి సా 5-40 వర్జ్యం ప 1-52 మొ.
బ॥ చతుర్దశి మే 21 ఆదివారం
అ॥ చతు ప 1-56 భర సా 4-46 వర్జ్యం లే 4-30 మొ 6-1 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ వైశాఖ బ॥ త్రయోదశి శనివారము

ప్రధానుల ప్రకటన

ఈ మహాసారంభమున, ప్రారంభమైన సామ్రాజ్య ప్రధానుల సభ ముగిసినది. ఈ ప్రధాను లందరి సంతకములతో వారి ఆశయాదర్శములను తెలియజేయుచూ ఒక ప్రకటన చేయబడినది ఈ ప్రకటన విషయమున ఇతర దేశములవైఖరి ఏవిధముగా నుండబోయినప్పటికీ భారతదేశము మాత్రము ఉత్సాహము ప్రకటింపజాలదు. యుద్ధమంత్రివర్గములోని భారత ప్రతినిధులు సమాలోచనలో పాల్గొని, తమతో ఏకాభిప్రాయులై యున్నారని తెలియజేయబడినది గాని, సంతకములు చేసిన వారిలో వారిపేర్లు లేవు. అందువల్ల భారతదేశమునకు ఈ సమావేశ సమాలోచనలో సమాన హోదా లేదని విస్పష్టమవుతున్నది. అయినప్పటికీ కూడ సర్ ఫిరోజ్ ఖాన్ నూనుగారు, భారతీయులు, తమ ప్రతినిధులకు ఈ సభలో పాల్గొను అవకాశము వచ్చినందుకు ఎంతో కృతజ్ఞతాభావముతో నుండు రనిరి. సర్ నూనుగారు భారతప్రజల అచ్చమైన ప్రతినిధి కాడనీ, ఆయన ప్రకటనలు భారత ప్రజాభిప్రాయము నేమాత్రము ప్రస్ఫుటింపచేయుట లేదని వేరే ఇపుడు చెప్పనక్కర లేదు. ఈ ప్రధానులసభ ఆరంభమైనపుడు సర్ నూన్‌గా రిచ్చిన ఉపన్యాస అంశముల సత్యమును స్టేట్సుమన్ పత్రిక తీవ్రముగ ప్రశ్నించిన సంగతిని గమనించిన చాలును. ఇపుడు తమకు లభించిన హోదాతోనే వారు మురిసిపోయిన, వారి ఆత్మవంచనకు అటుమిగిలిన అధినివేశప్రధానులు, ఇటు భారతప్రజలు వారిని చూసి జాలిపడక మానరు. ఇవి ఇంపీరియలు సమావేశము కాదని జనరలు స్మట్సుగారు వ్యాఖ్యానమొనర్చిరి. బహుశః అందువల్ల నేమో భారతప్రతినిధికి, అందరితోపాటు ప్రకటనయోద సంతకముచేయ వీలులేకపోయినది.

ఈచర్య కనుగుణముగా నే సామ్రాజ్యములోని శత్రు ఆక్రమిత, అనాక్రమిత దేశముల భవిష్యత్తును గురించి విస్పష్టమైన మాట ఒక్కటికూడ లేదు. శత్రుగుప్పిటిలలో ఉన్న ప్రజలందరికీ విముక్తి కలిగువరకు కత్తి దింపమని చాటుతూ ఉన్నప్పటికీ, ప్రస్తుతము జపాను దురాక్రమణక్రింద మూలుగుచున్న ప్రాచ్యదేశముల గురించి మౌనము వహించియుండుట విచిత్రమేగాక విపరీతముగ లేదా? అట్లాంటి కుచార్టరు సూత్రములు భారతదేశమునకు అనువర్తించ వని, సామ్రాజ్యదేశ మన్యాయ తమ గృహవిషయమని తెలియుండుటవల్ల ఆ భావమును పురస్కరించుకుని ఈ ప్రకటన నిర్మింపబడియుండ వచ్చును. ఈ ప్రకటన అధినివేశ ప్రజలకు అంగీకారమై, తృప్తికరమైనప్పటికీ మిగిలిన సామ్రాజ్య అధీన దేశములకు, ముఖ్యముగా భారతదేశమునకు ఏమాత్రము సంతృప్తి నివ్వజాలదు. అటువంటప్పుడు భారతదేశ ప్రజలు ఈ ప్రణాళికలోని అంశములను అంగీకరించి దృఢపరచుచున్నదని చెప్పుట సాహసము. భారతీయులిప్పటి వరకూ స్వాతంత్ర్యమును సంపాదించుకోలేకపోయినప్పటికీ, వారికి స్వాతంత్ర్యభావములు లేవని గాని, దాస్యదేవతనే పూజించ అపేక్షతో నున్నారని చెప్పలేరు కదా? ఒకవైపున ఇతరులకు ఏ విధమైన హానికలుగజేసి తామేమీ ప్రత్యేక ప్రయోజనాలను కలుగజేసికొనతలబెట్టలేదని తెలుపుచూ సామ్రాజ్యాధీన దేశములను అధీన దేశములుగా అట్టిబెట్టు విధానము అర్థమేమో వారే గ్రహించవలసియున్నది. బహుశః ఇదివరకున్న వాటితోనే సంతృప్తిచెందుచున్నామని కొత్త ప్రదేశములను ఆశించుటలేదని ఈ ప్రకటన అంతరార్థమవవచ్చును.

అసలు ప్రధానులసమావేశము యుద్ధసమయములో నున్నట్లే యుద్ధానంతరము కూడ, అధినివేశములు అన్నీ చేరి ఒక కూడలిగా ఏర్పడి, ప్రవర్తించుటకు ఉద్దేశింపబడినది. కాని ఉదాత్తమైన భావప్రకటనలు తప్ప అనుకున్న ఉద్దేశము ఆశించి నంతగా ఫలించినట్లు ఈ ప్రకటనవల్ల విదితమవుతున్నది.

ఔషధాల కంట్రోల్ ఆర్డరు సవరణ

450 కొత్త మందులకు వర్తించేప్రభుత్వప్రకటన

చిల్లర వ్యాపారస్థుల లాభాల నిర్ణయం

న్యూఢిల్లీ, మే 19.

ఇండియా ప్రభుత్వ అసాధారణ గెజెట్ ఔషధాల కంట్రోల్ ఆర్డరులో సవరణను ప్రకటిస్తున్నది ఈ సవరణకింద ఔషధాల కంట్రోల్ ఆర్డరు 450 కొత్త ఔషధాలకు కూడా వర్తిస్తుంది ఈ 450 కొత్త ఔషధాలలో దేశీయ ఔషధాలు కూడా వున్నవి. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు ఇప్పటికే దాదాపు 1400 ఔషధాలకు వర్తింప జేయబడింది. వీటిలో చాలావాటిధరలను ప్రభుత్వం తగ్గించింది కొన్నిటి ధరలు హెచ్చింపబడిన మాట కూడా నిజం. ప్రభుత్వం నిర్ణయించి తగ్గించిన గరిష్ఠ ధరలు, 1944 జూన్ 19 వ తేదీ నుంచీ అమలులోకి వస్తవి. దీని మతి కారణంగా పెంచబడిన ధరలు మాత్రం వెంటనే అమలులోకి వస్తవి.

ఈ సవరణ ప్రకారం కంట్రోల్ ఉత్తరువులోని 9 (బ) క్లాజు కింద షెడ్యూలు (ఏ) లో ఉదాహరించిన ఏ ఔషధాన్నిగాని చిల్లరవ్యాపారస్థుడు తనకు గిట్టుబాటైన ధరపై 33 1/3% కు మించిన లాభానికి అమ్మడం నేరమవుతుంది ఔషధ ఉత్పత్తిదారుడుగాని, దిగుమతిదారుడుగాని తనకు అమ్మినధరపై నూటికి 33 1/3% వంతులు లాభానికి చిల్లర వ్యాపారస్థుడు తిరిగి అమ్ముకోవచ్చునన్న మాట. "హోల్‌సేల్" మీదవుండే చిల్లర వ్యాపారస్థులు మాత్రం 33 1/3% గాక గూటికి ఇంకా 5 వంతులు అదనపు లాభానికి అమ్ముకోవచ్చు. ఐతే ఈ అదనపు లాభము బిల్లులో స్పష్టంగా ఉదహరించాలి.

వస్తువులు ఉపయోగించే వారి సలహాసంఘం

న్యూఢిల్లీ, మే 18

వస్తువులు ఉపయోగించేవారి సలహా సంఘ మొకదానిని నెలకొల్పుటకు ఇండియా ప్రభుత్వ నిబంధనల శాఖ నిశ్చయించియున్నది. ఈ సంఘంలో ప్రముఖ అనధికారులు స్త్రీలు పురుషులు సభ్యులుగా నుండుదురు. ప్రజల ఉపయోగమునకు అత్యవసరముగా కావలసిన పదార్థముల సప్లయి విషయమున ధరల నిర్ణయము విషయమున యీ సంఘము ప్రభుత్వమునకు సలహా లొసగును. అ. ప్రె.

ప్రజాప్రతినిధులకు అధికారం

క్యాబినెట్ పద్ధతిపై ప్రభుత్వం ఏర్పడాలి

సర్ రామలింగా రెడ్డిగారి సూచన

గుంటూరు, మే 15

"ప్రజలకును, రాష్ట్రములయందలి ప్రజాప్రతినిధి ప్రభుత్వములకును తగినంత స్వాతంత్ర్యము లేనియెడల స్థానిక స్వపరిపాలనము చక్కగా జరుగనేరదు. స్థానిక స్వపరిపాలనా సంస్థలు గౌరవప్రదమగు ఆత్మహత్య గావించుకొనుటవల్ల నష్టమైన దేమియు లేనట్లు కనబడుచున్నది" అని చెప్పుచు ఆంధ్ర విశ్వవిద్యాలయోపాధ్యక్షులును, జాతీయ యుద్ధరంగ ప్రాంతీయ నాయకులును అగు సర్ సి. ఆర్. రెడ్డిగారు దీర్ఘమగు ఒక ప్రకటన గావించుచున్నారు వారి ప్రకటనలో ఈ క్రింది విషయములు కలవు: ఎన్నికలలో కాంగ్రెసువారిచే వశపరచుకొనబడిన జిల్లాబోర్డులు మున్నగు స్థానిక స్వపరిపాలనా సంస్థలు శాసన పూర్వకమగు తమవిధులను నిర్వహింపనిరాకరించుచున్నవనియు, జాతీయతను, దేశభక్తిని ప్రకటించు స్థలములుగా మారినవనియు, ప్రజాహితజీవనములో పాల్గొనుచున్న కొందరు ఐరోపీయులు చెప్పుచున్నారు. అచ్చమైన నిరంకుశ పరిపాలన సాగుచున్న సమయమునను, ఈ స్థానిక స్వపరిపాలనాసంస్థలు కర్తృత్వ లేని నిరంకుశ ప్రభుత్వము వారి ఉత్తరువుల ననుసరించి పనిచేయవలసియున్న సమయమునను మరేవిధముగా జరుగునని తలపవచ్చును? ప్రజలకును, రాష్ట్రములయందలి ప్రజాప్రతినిధి ప్రభుత్వములకును తగినంత స్వాతంత్ర్యము లేని యెడల స్థానిక స్వపరిపాలనము చక్కగా జరుగనేరదు సదరు స్థానిక స్వపరిపాలనా సంస్థలు గౌరవప్రదమగు ఆత్మహత్య గావించుకొనుటవల్ల నష్టమైన దేమియు లేనట్లు కనబడుచున్నది.

ఈ ఐరోపీయులు మరియొక ఆక్షేపణ చెప్పుచున్నారు. అదియేదన "ఎన్నికలలో చాలభాగము పోటీలేకుండ జరుగుచున్నవి. పోటీలేకుండ కాంగ్రెసువారు ఎన్నుకొనబడుట తటస్థించుచున్నది. ఒకవేళ ఎన్నిక జరిగినను పోటీదారులలో నత్యల్ప సంఖ్యాకులు పోలింగు స్టేషనులకు జల్లి వోటు చేయుచున్నారు. కాంగ్రెసు వారులకు అఖండ విజయము కలుగుచున్నది" అని వారనుచున్నారు. కాని ప్రస్తుత సమయమున మరొకవిధముగా జరుగునని యెట్లు తలపవచ్చును? భారతదేశ ప్రభుత్వ వ్యవహారములో గల ఒక విచిత్రమేమనగా ఎన్నికలలో కాంగ్రెసువారిచే ఓడింపబడినవారికి ప్రభుత్వమువారు గొప్పఉద్యోగము లిచ్చి సత్కరించుట, ఈ కాలమున పరిపాటియైనది.

ప్రజాప్రతినిధులకు అధికారము సంక్రమింపజేయవలెను

నియోగిత సభ్యులతో శాశ్వతంగా పరిపాలనము కొనసాగించు ఉద్దేశము తమకు లేదని బుజువు చేయుటకు వెంటనే ప్రభుత్వమువారు చర్యగైకొనవలసి యున్నది. ప్రజాప్రతినిధులను నాయకుల సంఘమునకు బహిరంగముగా అధికారము సంక్రమింపజేసి దానికి 'క్యాబినెటు'కుగల ప్రతిపత్తి నొసంగుటవల్ల ప్రభుత్వమువారి కేమి నష్టము కలుగును? పెద్దపార్టీలవారు ఒడంబడికకు వచ్చు అవకాశము కనబడుట లేదు ఐనను అట్టిఒడంబడిక చేసికొనుటకు ప్రభుత్వమువారు అన్నిపార్టీలవారికి స్వాతంత్ర్యమొసంగి, వారు చేసికొను ఒడంబడికను వెంటనే అమలుచేయ సిద్ధముగా నున్నయెడల మిత్రమండలి వారి దృష్టిలోను, భారతీయులదృష్టిలోను వారు నైతికముగా తమప్రతిష్ఠను కాపాడుకొన్నవారగుదురు.

కాంగ్రెసువారికి విజ్ఞప్తి

కాంగ్రెసువారును స్థితిగతులను నిష్పాక్షికముగా విచారించి, స్థితిగతులకు తగినట్లుగా కాంగ్రెసు మహాసభ కార్యనిర్వాహకమును మార్చవలెనని నేను హృదయపూర్వకముగా కోరుచున్నాను.

పంజాబు మంత్రివర్గం: అసమ్మతి సభ

లాహోరు, మే 16 —

ఒకని స్థానే యొకరు మహమ్మదీయ మంత్రుల నియామకమునకు అసమ్మతి చలుపు తీర్మాన మొకటి పంజాబు హిందూ రక్షక సంఘసభలో ఆమోదింపబడెను. అ. ప్రె.

బికనీరు ప్రధానమంత్రి రాజీనామా

బొంబాయి, మే 18 — ఇటీవలవరకూ బొంబాయి గవర్నరుకు సలహాదారుడుగా వుండి గత డిసెంబరులో బికనీరు సంస్థాన ప్రధానామాత్యుడుగా నియమింపబడిన హోదా. కె. కృపలానీగా రాపదవికి రాజీనామా నిచ్చిరని తెలియుచున్నది.

సూనె పిట్టు ధర నిర్ణయం

వ్యవసాయశాఖా డైరెక్టరుకు విజయనగరం వ్యాపారుల విజ్ఞప్తి

విజయనగరం, మే 17 —

స్థానిక వ్యాపారస్థులు, మిల్లుయజమానులు మద్రాసు వ్యవసాయశాఖా డైరెక్టర్ గారి పిలుపు వచ్చిన సందర్భంలో సూనె పిట్టకు గరిష్ఠధరను నిర్ణయించుటలో ఈ జిల్లాకు జరిగిన అన్యాయాన్ని తెలుపుచూ ఒక మెమోరాండమును సమర్పించారు. మద్రాసులో టన్ను 115 రూపాయలు అమ్ముకూవుందనీ ఈ జిల్లాలో 80 రూపాయలు నిర్ణయించుట న్యాయంగాదనీ తెలియజేసినారు. వర్షాకాలం రాకముందే జిల్లాలోని పిట్టను ఇతర ప్రాంతాలకు ఎగుమతి అగుటకు సరఫరా సౌకర్యాలు చేయుకపోతే వ్యాపారస్థులకు చాలా నష్టం కలుగుతుందనికూడా చెప్పారు.

విషయముల పరిశీలించి, వీలైన సహాయం చేస్తామని విశ్వనాథ్ గారు చెప్పారు. కేంద్ర శాసనసభ సభ్యులు కె. యస్. సుప్తాగారు రాయబారానికి నాయకులుగా వుండినారు. (ఆ. ప్రె)

2000 రూపాయిల దొంగతనం

బెజవాడ మార్వాడీ దుకాణంలో

మే 17 గవర్నరుపేట విసెంటు రోడ్డులో వడ్డీ వ్యాపారముచేయు మహానాథ మునిలాల్ కొట్టుగలదు. అందు ఒక మనిషి 12 వ తేదీన ఒక వస్తువు తాకట్టుపెట్టి గతరాత్రి 9 గంటలవేళ యజమాని లేనటయిములో మచ్చి గమాస్తా కేసరీమల్‌ను తన వస్తువులు ఇచ్చి డబ్బుతీసుకోవలెనని తొందరపెట్టగా అతను డబ్బు లెక్కచూచుకొని వస్తువులు తీయుటకు ఇనుపపెట్టె తాళము తీయగానే వచ్చినవారు ఇద్దరిలో ఒకరు కేసరీమల్‌ను కుతికనొక్కిపట్టెను. రెండవవారు ఇనుపపెట్టెలోగల షుమారు రెండువేల రూపాయల ఖరీదుగల (ఇతరులు తనఖాలుంచిన) వస్తువులు ఎత్తుకపోయెను. వెంటనే పోలీసులకు రిపోర్టు కాబడెను. పోలీసువారు విచారణ సలుపుచున్నారు

అధికారుల శాసనాలపై పార్లమెంటు కంట్రోలు

లండన్, మే 18. పార్లమెంటుఆమోదాన్ని పొందకనే అధికారుల వుత్తరువులచే శాసనము లవుతూవున్న వాటి విషయమై జాగ్రత్త తీసుకొనడానికిగాను ఒక ప్రత్యేక ఉపసంఘాన్ని ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం సంకల్పించిందని నేడు పార్లమెంటులో హోం మెంబరు హెర్బర్టు మారిసన్ ప్రకటించారు

ఇటలీ యుద్ధం

1వ పేజీ తరువాయి

ఈవిధంగ కొన్నివెలువందల జరుగుచున్న కానినోయుద్ధం నేటితో అంతమొందినది నగరము చుట్టు యున్న కొండలపై బలమగు సంరక్షణ నేర్పరచుకొని యుండుటచే ఈ నగరము దుర్భేద్యమైనదని జర్మనులు చెప్పుకొనుచుండిరి. జెనరలు అలెగ్జాండరుగారు దాడిని ప్రారంభించిన 7 వ దినమున దుర్భేద్యమని పరిగణింపబడిన కానినో మిత్రసేనల వశమగుట గొప్ప సైనికవిజయమే గాక నైతికముగాకూడ మిత్రసేనలకు గొప్ప ఫలితముల నొసగగలదు.

కానినో నగరం ఖాళీ చేయబడినదని జర్మను వార్తాసంఘంకూడ ఒక వార్త ప్రకటించినది.

పార్టియా పతనం

అప్పెయిను మార్గమున కోస్తామీదుగ రోముకుపోవు రోడుమీదయున్న పార్టియా నగరం అమెరికాసేనల వశమైనట్లు ప్రకటింపబడినది.

ఒకవారపు యుద్ధపు ఫలితము

ఇటలీలో జెనరలు అలెగ్జాండరుగారు దాడినిప్రారంభించి ఒక వారము దినములైనది ఈ స్వల్ప కాలములోనే గట్టిపునాదిని విచ్ఛిన్నమైనది 150 నగరపు మైళ్ల విస్తీర్ణముగల ప్రదేశం మిత్రసేనల వశమైనది కానినో ఒక ప్రధాన మార్గం కి దింపబడినది అప్పటికే దాదాపు 7 వేలమంది జర్మను సైనికులు మైళ్ల కొద్దీ యుద్ధసామగ్రి కూడ అధికారం పట్టుబడెను, అని ఆసోసియేటెడ్ ప్రెస్ విలేకరి వ్రాయుచున్నాడు.

'మహాత్మగాంధితో స్నేహం అవసరం'

ప్రభుత్వానికి 'మాంచెస్టర్ గార్డియన్' హెచ్చరిక

మానవస్వాతంత్ర్యమే మహాత్ముని పవిత్రాశ్రయం

మాంచెస్టరు, మే 19.

"మహాత్మగాంధి నేటికైనా బ్రిటనతో మిత్రత్వం నెరపవచ్చును. పాటుబడి సంపాదించ దగినదే ఆయన స్నేహం" అని 'మాంచెస్టరు గార్డియన్' నేడు ఒక దీర్ఘ సంపాదకీయములో ప్రకటించింది. యుద్ధసమయం లో భూతదయకు సంబంధించిన ఆలోచనలు కలగడానికి అవకాశం లేదనుకోండి. ఎప్పటికీ, ఆరోగ్యం పొందిన పిదప ఈ మహాశాంతివాది గాంధి మిత్రమండలికి ఏ విధంగా ప్రయోజనకారి కాగలడు? అనే అంశం చర్చించినపుడు ఒకవిధమైన ఆనందము కలగకపోదు అని వ్యాఖ్యానించి 'గార్డియన్' ఇట్లన్నది.

గాంధిజీ స్వాతంత్ర్యవాది

"మనం స్థాపించబోయే అంతర్జాతీయ, జాతీయాతిక్రమణ నిబంధనలు, ప్రపంచ ప్రభుత్వవిధానం ఇవన్నీ కేవలం అధికార ప్రాబల్యం కోసమా? కాదు. మానవకోటి సౌఖ్యంకొరకై కృషి సాగవలెనని ఉద్దేశం. అందుచేత గాంధివల్ల మనకు ప్రయోజనం వుండకపోదు. గాంధిజీ మరేమైనా సరే, కాకపోయినా సరే, మానవకోటి స్వాతంత్ర్యాన్ని వాంఛించేవాడుగదా! స్వేచ్ఛకొరకే మానవకోటికి ఆయన పరమ మిత్రుడు"

మాంచెస్టర్ గార్డియన్ పత్రిక గాంధిజీ విడుదలను గురించి ఇంకా ఇలాకూడా వ్రాస్తున్నది: "రెండు సంవత్సరాలక్రితం గాంధిజీ ఆధ్యాత్మిక ఉద్రేకంలో బ్రిటిషువారి పాలనపై తీర్పు చెప్పాడు. "భారతదేశంనుంచి వైదొలగిపొండి" అన్నదే ఆ తీర్పు. ఆనాటి ఉద్రేకం మహాత్మునిలో ఇచ్చుడు తగ్గివుండవచ్చు పాతడిగ్రీని అమలు జరపవద్దని సైన్యాయి నాదించినట్లయితే, గాంధిజీ వినవచ్చు. ఏక ప్రమాణాన్ని ఎదుర్కొంటూ, ఏక ఆశయాల కోసం పోరాడుతున్న బ్రిటిష్, భారతీయ రాజనీతిజ్ఞుల మధ్య సహకారం అవసరమనైన్యాయి కోరితే, గాంధిజీ సుముఖుడు కావచ్చు. గాంధిజీ ఇట్టి ఏర్పాటుకు ఇష్టపడి ఆశీర్వదించినట్లయితే, ఇతర కాంగ్రెస్ వాదులుకూడా నిస్సందేహంగా అంగీకరిస్తారు రాజగోపాలాచారిగారు గాంధిజీ వైఖరి బాగా తెలిసినవాడు. ఏవో కొన్ని మార్పులతో క్రిప్స్ ప్రతిపాదనలు ఆచరణీయమైనవేనని రాజగోపాలాచారిగారి అభిప్రాయం గాంధిజీ చేత వీరు ఏదో విధముగా ఒప్పించి చిగలరనే అనకోవచ్చు. అందుచేత, సైన్యాయి బహుశా చేసే ప్రయత్నం సఫలీకృతమవుతుందనకోడానికి అవకాశం కనిపిస్తున్నది. ఇదులో చాలా చిక్కులు లేకపోలేదు. గాంధిజీ వైఖరి ఏవిధంగా వుంటుందో జోస్యం చెప్పడానికి వీల్లేదు జపహాగ్లాల్ నెహ్రూ మొండిపట్టు పట్టవచ్చు భారతదేశ ప్రముఖ ఆశ్రయమని భారత రాజనీతిజ్ఞులు మరచి పోరాదు ట్రాన్స్‌పోర్టుసమస్యలో ఆహారధాన్యాల సరఫరా విషయంలో మందు గుండు ఉత్పత్తి విషయంలో అంతర్జాతీయ వ్యవహారాలలో ఆర్థిక విషయంలో మిత్రరాజ్యాలకు అధికారం వుండడం అవసరం. ఇన్నీగాక, సిన్నాగారొకరవున్నారు. గాంధిజీ, సిన్నాలు, సిన్నాగారు అంగీకరిస్తేనవచ్చేలా సమావేశమౌతారు. సైన్యాయి, రాజాజీ పీరుధయులు గాంధిసిన్నాలమధ్య ఒంబడిక కుదిరేటట్లు చేయగలరా? లేక దేశవిభజనలో మనంకూడా కలవవలసి వస్తుందా?

చేనేత సంఘం

1 వ పేజీ తరువాయి

పద్ధతులపై పర్యవేక్షణ వహించనం. ఇండియా ప్రభుత్వం ఇచ్చే గ్రాంటులు న్యాయంగా పంచిపెట్టడంలోను, నిధుని యోగం చేయడంలోనూ కూడా ఈ సంఘం సహాయపడుతుంది.

ఈ సంఘంలో 25 మంది సభ్యులు వుంటారని తెలుస్తున్నది. వీరిలో 15 మంది రాష్ట్రప్రభుత్వం తరఫున పాలక్రమిక తరఫున ప్రాతినిధ్యం వహిస్తారు. భారత సంస్థానాల తరఫున నలుగురు ప్రతినిధులు వుంటారు. మిగతా ఆరునలుగురు యజమానుల తరఫున నూలు వ్యాపారస్థుల తరఫున ప్రతినిధులు. ఈ సంఘం టెక్స్‌టైల్ కంట్రోలుబోర్డుతో సన్నిహిత సంబంధం కలిగి పనిచేస్తుంది. టెక్స్‌టైల్ కమిషనరే ఈ సంఘానికి అధ్యక్షుడుగా వుండాలని కూడా సూచించబడింది ఇట్టి సంఘాన్ని స్థాపించే విషయంలో మీ అభిప్రాయం తెలుపుమని కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలను, వాణిజ్య సంస్థలను అడిగింది.

బర్మాయుద్ధం

1 వ పేజీ తరువాయి

ధాన్యం ఆధారపడివుంటుంది ఈ విమానాశ్రయం సర్వకాలాల్లోనూ ప్రయోజనకారిగానే వుంటుంది. ఇంతటితో యుద్ధం పూర్తిఅయినట్లుకాదు. మోగాంగ్ అంతా మనపు చిక్కాలి అందుకే స్టిల్వెల్ సేనలు లింగేట్ సేనలు వుత్తరాన్నుంచి దక్షిణాన్నుంచి కలసి పనిచేస్తున్నయి. మిట్కినా నదీతీరం. వైత్వేజం కన్నను. మంచి కూడలిస్థలం. ఇప్పుడిపట్టణం ముట్టడిలోవుంది చీనాసేనలు సాల్వీను నదిని ఎప్పుడైతే దాటినవార్త వచ్చిందో మిట్కినా వాత మూసిందేనని గ్రహింపడిపోయింది. అయితే వాళ్లకన్న ముందు మెరిల్ సేనలు వచ్చిపడినయి శత్రుప్రతిఘటన ఏమంతగా లేదు. ఈపంగతి తెలిసే శత్రువు తగ్గియుండాలి. మిట్కినాకోసం స్టిల్వెల్ సేనలు ఆరువందల మైళ్లు ప్రయాణంచేసి రెండు వేల మంది శత్రువులను సంహరించినయి అమెరికనులు 60 మంది మరణించారు. సుమారు 300 మంది గాయపడివుంటారు ఈ దుర్గమ ప్రదేశంలో చేసుకోవలసిన సౌకర్యాలన్నీ చేసికోడానికి శత్రువు పూనుకుంటున్నాడు మనసేనలు చేసునాటికి 33 సార్లు శత్రువుతో చీనాసేనలు తలపడినా మూడు సార్లుమాత్రమే కొట్టగలిగాడు ఈ దాడికి చిండిట్లుచేసిన సన్నాహం మరువదగింది కాదు. త్వరలోనే పట్టణంకూడా మిత్రసేనల వశం అయితీరాలి

చిండిట్లరంగం

లింగేట్ సేనలతో వున్న పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసరు ఒకడు ఇట్లా చెప్పాడు: 240 మైళ్ల ప్రాంతంలో చిండిట్లు వీరవిహారం చేస్తున్నారు. వారిలో చాలామంది ఐరావతీనదికి తూర్పునే వున్నారు. మిట్కినా నైపుకు వచ్చే మిత్రసేనలకు మహోపకారం చేస్తున్నారు. వీళ్లందర్నీ విమానాలనుంచే దింపలేరు. శత్రు ప్రాంతంలో సేనలను చాలాకాలం భద్రంగా వుంచవచ్చునని లోకానికి వీరు బుజువుచేశారు గ్రి

పెద్దవర్షాలు కుర్సినయి

న్యూయార్కు టైమ్సు ఇట్లా వ్రాస్తోంది. కామయూంగ్ మిట్కినా రంగంలోనూ, హూకాంగ్ లోయలోనూ నాగాకాంపులలోనూ పెద్దవర్షాలు పడినయి. మోగాంగ్ లోయలోనూ, ఐరావతినది వుత్తర ప్రాంతంలోనూ పమరప్రాంతంకన్న తక్కువ వానలే పడినయి ఇంకా కొంతకాలం ఇట్లాగేవున్నా వుండవచ్చు వానలుపడ్డా యుద్ధం ఆగకపోవచ్చు.

లెడోరస్తా వేస్తున్నారు

బర్మాసరంచి వాషింగ్టన్‌కు తిరిగివచ్చిన ఇంజనీరు లెఫ్టినెంటు కర్నల్ టైలరు ఇట్లా చెప్పాడు: లెడోరస్తా నిర్మాణం జరుగుతోంది. పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా ఆగటంలేదు. కెవరా అలా స్కాలలో అల్కన్‌రస్తా వేసినప్పుడు వచ్చిన ఇబ్బందులకన్న హెచ్చు ఇబ్బందులు వస్తున్నయి. కొండలు, అడవులు, చెమ్మ, ఎండలు, వానలు, పురుగులు - జపానువాళ్లమాట సరేసరి - అన్నీ అటుకాలే అయినా త్వరగానే నిర్మాణం సాగుతోంది. ఈ రస్తా ప్రాంతంలో ఒకచోట విమానాశ్రయం కడుతూంటే శత్రువు ఫిరంగులతో వచ్చాడు. మనవాళ్లు ఎల్లాగో తప్పించుకుంటూ వాళ్ల పని వాళ్ళు ముగించుకు వస్తున్నారు. బ్రహ్మాండమైన వర్షాలు ప్రారంభమాయినయి. మోకాలు లోతులుదగ్గవుంటుంది. రోడ్లు జలమయ మాతయి

ఇంఫాల్‌రంగం

ఇంఫాల్ వుత్తరాన టాంకుదళాలతో మన పదాతిదళాలు ముందుకు చొచ్చుకుపోయి శత్రు సంరక్షణశ్రేణుల శోధిస్తున్నయి ఒక పంజాబీ దళం వైపుకి శత్రువు ఎదురుతిరగటంవల్ల 50 మంది వాడివాళ్లే చచ్చిపోయ్యారు. పాలెల్ కూడా న్యాన వదిలిపోయి ఇయత్రదంగా గస్తీ చర్యలు జరిపారు. పాలెల్ టాపూ రస్తాన శత్రుదెబ్బలను తిరుగగొట్టారు. ఇతరరంగాలలో చెప్పదగినదేమీలేదు అధికార ప్రకటన చెబుతోంది

రష్యాయుద్ధం

మాస్కో, మే

10-వ నేషనల్ ఇండస్ట్రియల్ ఎక్జిబిషన్,

రాజమండ్రి.

పిఠాపురం యువరాజా గారి బంగాళాకు అనుకొనియున్న స్థలములో మీద 1944 జూన్ 9 మొదలు అభివృద్ధిగోదావరి పుష్కరములలో పైన తెలిపిన ప్రదర్శనము జరుగును వారివారి వస్తువులు ప్రదర్శించుటకు ఎంట్రీలు కలవు, శిల్పులకు నిర్వహించిన తరణము స్టాల్సుకు వెంటనే బుకింగు చేసికొనగలరు. వివరములకు —

